

# ప్రజాజ్యోతి

## మహబూబ్‌నగర్

నాగర్‌కర్నూల్ వనపర్తి జోగులాంబ నారాయణపేట

సోమవారం 27 అక్టోబర్ 2025 పేజీలు : 10


## బోయలపల్లి గ్రామంలో పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించిన.

### కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ పగిడాల శ్రీనివాస్.



**కొల్లాపూర్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండలంలోని బోయలపల్లి గ్రామానికి చెందిన భోగ్యం బక్కన్న గత కొన్ని రోజుల క్రింద మరణించడం జరిగినది నేడు వారి కుటుంబ సభ్యులను.అదే గ్రామానికి చెందిన గుజ్జుల కిష్టమ్మ అనారోగ్యంతో నిన్న మరణించడం జరిగినది. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి. వారి కుటుంబా ఆర్థిక సహాయాన్ని అందించిన డాక్టర్ పగిడాల శ్రీనివాస్. అదే గ్రామానికి చెందిన తూముకుంట రాజు పక్షవాతానికి గురికావడంతో నేడు వారి నివాసానికి వెళ్లి వారిని పరామర్శించి వారికి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని చెప్పారు. వారితో పాటు బోయల పల్లి గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.




## జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు సాధించేవరకు

# కటోర దీక్షల కైనా సిద్ధం

- 40 సంవత్సరాల నుండి ప్రభుత్వాలకు ఎట్టి షాకిరి చేస్తున్న జర్నలిస్టులు.
- టీ.యు.డబ్ల్యూ.జె.ఐ.జె. యు. రాష్ట్ర కార్యదర్శి జి మధుగౌడ్

40 సంవత్సరాల నుండి ప్రభుత్వాలకు ఎట్టి చాకిరి చేస్తున్న జర్నలిస్టులు. నాడు నేడు కాదు, నాలుగు శతాబ్దాలుగా కొనసాగుతున్న సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు. ప్రభుత్వాలు మారిన మంత్రులు మారిన ఎమ్మెల్యేలు మారిన రాష్ట్రంలో జర్నలిస్టుల బతుకులు మారలేదు. జర్నలిస్టు అంటే పక్షపాతి కాదు, అందరివాడిలా సొసైటీలో నడుచుకునే వ్యక్తులే జర్నలిస్టులు.ఆల్ పార్టీల వార్తలను సేకరిస్తారు, అదేవిధంగా ప్రభుత్వాల వార్తలు సేకరిస్తారు.

2లో



## వైభవంగా కురుమూర్తి రాయుడి ఆభరణాల ఊరేగింపు

**మహబూబ్ నగర్ అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )**

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ప్రజల కొంగుబంగారం కురుమూర్తి స్వామి బ్రహ్మోత్స వాల్లో ఆదివారం ఉదయం ఆత్మకూరులోని ఎస్బీఐ బ్యాంకులో ఉన్న స్వామివారి స్వర్ణాభరణాల ఊరేగింపు వైభవంగా సాగింది. రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి అబరణాల ఊరేగింపు కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజలు ప్రతినిధులతో పాటు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు.

అనంతరం సాయంత్రం 5:30 గంటలకు అలంకార ఉత్సవ కార్యక్రమము, రాత్రి 9 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేతంగా స్వామివారి అశ్వవాహన సేవ ఉంటుందని అర్చకులు తెలిపారు.

## మెడికల్ విద్యార్థిని ప్రియా ఏంజెల్ కు ఘన సన్మానం

కేసీఆర్ ముందు చూపుతో తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పథంలో విద్యారంగం ముందంజలో సాగుతుందనే దానికి నిదర్శనంగా మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి గవర్నమెంట్ మెడికల్ కాలేజీకి చెందిన ఎంబిబిఎస్ విద్యార్థిని ప్రియా ఏంజెల్ ఘన సన్మానం అందుకున్నారు.




3లో

# కస్తూర్బిభా గాంధీ బాలికల విద్యాలయంను తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్



**మహబూబ్ నగర్ అక్టోబర్ 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** కస్తూర్బిభా గాంధీ బాలికల విద్యాలయం గండీడ్ మండలం మరియు రైస్ మిల్లులను తనిఖీ చేయండం తో పాటు లైసెన్సెడ్ సర్వేయర్ల పరీక్ష కేంద్రాన్ని ఆది వారం రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ మధుసూదన్ నాయక్ తనిఖీ చేశారు. గండీడ్ మండలం లో గల కస్తూర్బిభా గాంధీ బాలికల విద్యాలయం తనిఖీ చేయడం జరిగింది అక్కడ వర్షం నీరు నిలువ ఉండటం మరియు పరిసరాలు అపరిశుభ్రం ఉండటం చూసి కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ కు షోకాస్ నోటీసు ఇవ్వాలని డి ఇ ఓ ను ఆదేశించారు, మరియు అక్కడ దోమలు రాకుండా పరిసరాల ను శుభ్రం చేయాలని మండల పరిషత్ అధికారికి ఆదేశాలు ఇవ్వడం జరిగింది.అలాగే గండీడ్ మండలంలో గల రైస్ మిల్లులను తనిఖీ చేసి సిఎంఆర్ డెలివరీ ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని రైస్ మిల్లుల యాజమాన్యంని ఆదేశించారు.అలాగే ప్రభుత్వ బాలుర కళాశాలలో లైసెన్సడ్ సర్వేయర్లకు జరుగు వ్రాత పరీక్ష కేంద్రాని జిల్లా అధికారులు ఏ డి సర్వే కిషన్ రావు మరియు పీడీ హౌసింగ్ భాస్కర్ తో కలిసి పరిశీలించడం జరిగింది.

## జాతీయ కౌన్సిల్ సభ్యులుగా సుదర్శన్ రెడ్డి ఎంపిక



**కల్వకుర్తి,అక్టోబర్ 26 (ప్రజా జ్యోతి):** కొల్లాపూర్ తాలూకా పరిధిలోని పెంట్ల వెల్లి మండలంలోని మంచాల కట్ట గ్రామంలో టీయుడబ్ల్యూజే ఐజేయు నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడి గా 10 సంవత్సరాలు యూనియన్ కష్టకాలంలో నడిపించిన కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామానికి చెందిన గోలి సుదర్శన్ రెడ్డి సాక్షి రిపోర్టర్ ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యుని గా రాష్ట్ర కమిటీ ఎంపిక చేసినట్లు రాష్ట్ర కార్యదర్శి జి మధు గౌడ్ ప్రకటించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎంపికై నా జి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నాకు ఇచ్చిన బాధ్యతను నిస్వార్థంగా సంఘం బలోపేతానికి కృషి చేస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా లోని గద్వాల, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణ పేట జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు, సంఘం ముఖ్య నాయకులు బాలస్వామి , కన్నయ్య,విజయ్ గౌడ్, సురేష్, రాజు, మాధవ్, గద్వాల శ్యామ్, వెంకటస్వామి, శ్యామ్ , కృష్ణయ్య రవీంద్రర్ రెడ్డి, శ్రీధర్ ,రామకృష్ణ, శీను, పట్టాభి,రవి నాయక్, ముఖ్య నాయకులు ఉన్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు సాధించేవరకు

# కటోర దీక్షల కైనా సిద్ధం



**కొల్లాపూర్ అక్టోబర్ 26 ప్రజాజ్యోతి.** ప్రజల వార్తలు సేకరించి, వార్తను అన్ని విధములుగా ఆలోచించి మెదడు పదును పెట్టి సమచూచికమైన పదాలతో వర్ణించుకొని మేధావులకు కనిపింపుగా సమాజానికి మెసేజ్ చేస్తున్న వారే జర్నలిస్టులు. పార్టీలో ఉన్న కార్యకర్త ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎల్జిబుల్ అవుతున్నప్పుడు. సొసైటీలో జర్నలిస్టుగా వార్తలు రాస్తున్న జర్నలిస్టుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎలిజిబుల్ కారు. సమాజంలో జర్నలిస్టులు వివిధ పత్రికలో కొనసాగుతున్న వారు వారి సమస్యలను ప్రభుత్వాలకు కనబడుట లేదా వినబడుట లేదా మరియు తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులు వివిధ సంస్థలు పనిచేస్తూ ఉన్న జర్నలిస్టుల గమ్యాలు వేరైనా, లక్ష్యము ఒకటే.

ప్రధానంగా జర్నలిస్టుల ఇండ్ల స్థలాల విషయంలో ఎలాంటి పోరాటాలకైనా వెనకడుగు వేసే ప్రసక్తే లేదు. టీ.యు.డబ్ల్యూ.జె.ఐ.జె.యు.రాష్ట్ర కార్యదర్శి జి మధుగౌడ్ స్పష్టం చేశారు. ఆదివారం కొల్లాపూర్ నియోజకవర్గం పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామంలో ఏర్పాటు చేసిన పాలమూరు ఉమ్మడి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు. రాష్ట్ర జాతీయ కౌన్సిల్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు పి విజయ్ కుమార్. అధ్యక్షత వహించగా కార్యదర్శి ఆర్ సురేష్ కుమార్ ఆహూతులకు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జి మధుగౌడ్ హాజరయ్యారు. అతిథులుగా నూతనంగా ఉమ్మడి జిల్లా జాతీయ కౌన్సిల్ సభ్యులు హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టుల హెల్త్ కార్డులకు సంబంధించి ప్రెస్ అకాడెమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శుల కృషితో ప్రభుత్వంతో జరిపిన చర్చలు సఫలమయి ఒక తీపి కబురు జర్నలిస్టులకు అందనుందని అన్నారు. అక్రిడేషన్ కార్డుల జారీ విషయంలో నియమ నిబంధనల విషయంలో స్పష్టత వచ్చిందని త్వరలోనే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు ఇండ్లు సాధించే విషయంలో ఎలాంటి పోరాటాలకైనా జర్నలిస్టులు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి జిల్లాలో టీ. యు. డబ్ల్యూ. జె. ఐ.జె. యు.సభ్యత్వాల లోను కార్యక్రమాల నిర్వహణలోను దూసుకుపోతోందని చెబుతూ ఇదే స్థాయిలో జర్నలిస్ట్ ల సమస్యల పరిష్కార దిశగా మనమందరం ముందడుగు వేయాలని ఆయన కోరారు. నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు విజయ్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులపై జరిగే దాడులు ఇతర అంశాలపై ఆందోళనలు చేయవలసి వచ్చినప్పుడు ఎవరికి వారి స్వంత నిర్ణయాలు తీసుకోకుండా రాష్ట్ర కమిటీ తగు సూచనలు చేసి ఏకతాటిపై జరిగేలా చూడాలని కోరారు. గద్వాల. వనపర్తి అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ యూనియన్ పటిష్టత కోసం ఇతర అంశాలపై ఆయా జిల్లాలలో తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా నూతనంగా జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఎంపికైన గోలి సుదర్శన్ రెడ్డి. కర్ణయ్య కుమార్. మాల్యల బాలస్వామి. ప్రశాంత్. శ్రీనివాసులు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్రీనివాసులు ను సన్మానించారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు. జిల్లా కౌన్సిల్ సభ్యులు. ఉమ్మడి పాలమూరు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు. పాల్గొన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గ వర్గ అధ్యక్షుడు మాలే.రాజేందర్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.. అనంతరం నాగర్ కర్నూలు జిల్లా రెండవ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఇందులో జిల్లా కార్యదర్శి ఆర్ సురేష్ కుమార్ త్రైమాసిక కార్యక్రమాల నివేదిక సమర్పించారు. జిల్లా కేంద్రంలో ప్రధాన భూమిక పోషించిన రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ కు జిల్లా జర్నలిస్టుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. నియోజకవర్గ స్థాయి సమావేశాల నిర్వహణపై చర్చించారు. జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న వారికి జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజశేఖర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రభుత్వ విద్యాసంస్థలలో కార్పోరేట్ స్థాయి విద్య

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

- ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ప్రకటించిన ఎమ్మెల్యే
- హోల్ సేల్ యజమానులు రిటేల్ షాపులు పెట్టకుండా కట్టడి చేసేందుకు కృషి
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం
- విద్య, వైద్యం లో ముందుంటేనే మహబూబ్ నగర్ ఫస్ట్ గా ఉంటుంది



**మహబూబ్ నగర్ అక్టోబర్ 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ఎమ్మెల్యేగా తాను గెలిచిన తర్వాత మహబూబ్ నగర్ నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ విద్యాసంస్థలలో కార్పోరేట్ స్థాయి విద్య అందుబాటులోకి వచ్చింది అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్ నగర్ నగరం, వడ్డెర బస్తీ లోని ప్రైవేట్ ఎలక్రికల్ టెక్నీషియన్స్ భవనంలో ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ మరియు ప్రైవేటు ఎలక్ట్రికల్ షాప్స్ యాజమానుల అవగాహన సదస్సు జరిగింది . ఈ అవగాహన సదస్సుకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో మహబూబ్ నగర్ అన్నింట్లో ఫస్ట్ ఉండాలంటే విద్య, వైద్యం లో మనం ముందుండాలని అన్నారు. అందుకే తాను విద్య , వైద్యం పైన ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాను అని తెలిపారు. ఆర్థికంగా బలంగా లేనివారు ప్రభుత్వ విద్యాసంస్థలలో మీ పిల్లలను చేర్పించాలని వారికి మంచి విద్యను అందించే బాధ్యత తనదేనని ఆయన స్పష్టం చేశారు. ఏ ఆపద ఎక్కడినుంచి వస్తుందో తెలియదు కాబట్టి ఆపద సమయంలో మనకు అండగా ఉండే మెడికల్ ఇన్సూరెన్స్ ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఆయన సూచించారు. డబుల్ బెడ్రూం ఇండ్ల పథకం ప్రజలను మభ్య పెట్టే పథకమని ఆయన ఆరోపించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని ఆయన చెప్పారు. హోల్ సేల్ యాజమాన్యంతో మాట్లాడి కొత్తగా రిటేల్ షాపులు పెట్టకుండా కట్టడి చేసేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్ , మహబూబ్ నగర్ ఫస్ట్ పర్యవేక్షకులు గుండా మనోహర్, అజ్మత్ అలి, మైత్రి యాదయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ అంజద్ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్స్ యూనియన్ నాయకులు వి.వెంకటాచారి, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ విద్యార్థిని ప్రియా ఏంజెల్ కు ఘన సన్మానం

**హరీశ్ రావు, కె.టి.ఆర్ చేతుల మీదుగా ఆప్రాన్, స్టెతస్కోప్ బహుకరణ**



**మహబూబ్ నగర్ అక్టోబర్ 26 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ లో ఆది వారం జరిగిన “భారత రాష్ట్ర సమితి” పార్టీ ఆతిథ్య కార్యక్రమంలో మంత్రి టి.హరీశ్ రావు, కె.టి.రామారావు (కేటీఆర్) స్వయంగా ఆమెకు ఆప్రాన్ మరియు స్టెతస్కోప్ ను అందజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, “ప్రియా వంటి ప్రతిభావంతులైన యువత రాష్ట్ర భవిష్యత్తుకు దిక్సూచిలా నిలుస్తారు. వైద్యరంగంలో ఆమె మరింత ఎత్తులకు ఎదగాలని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాం” అని అన్నారు. మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ, “కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వంలో ప్రతి జిల్లాకు మెడికల్ కాలేజ్ లను ఏర్పాటు చేసి విద్యార్థులకు అందిస్తున్న వైద్య విద్యా అవకాశాలు నేడు మంచి ఫలితాన్నిస్తున్నాయి. ప్రజల సేవలో భాగమవ్వబోతున్న ప్రియా వంటి విద్యార్థులు రాష్ట్ర గౌరవం పెంచుతారు” అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీ అర్ ఎస్ పార్టీ నాయకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ప్రియా ఏంజెల్ సన్మాన వేడుకలో మాట్లాడుతూ “ఈ గుర్తింపు నా కుటుంబం, ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహానికి ఫలితం” అని అభినందనలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## “ ఉల్లం గొండ్ల వారి వివాహ వేడకలలో పాల్గొన్న యస్. శ్రీనివాసులు,ఏ. శివరాముడు పి.రాజ్ కుమార్



**చిన్నంబావి మండలం, అక్టోబర్ 26 (ప్రజాజ్యోతి)** చిన్నంబావి మండల పరిధిలోని పెద్దమారూర్ గ్రామానికి చెందిన ఉల్లం గొండ్ల పద్మ – శివుడు గారి కుమార్తె సారిక (అఖిల) – రవి వివాహ వేడుకలో పాల్గొన్నరు. ఈ సందర్భంగా యస్. శ్రీనివాసులు, ఏ. శివరాముడు, పి. రాజ్‌కుమార్, తదితరులు హాజరై నూతన వధూవరులకు ఆశీర్వచనాలు అందించారు. వారు మాట్లాడుతూ “వధూవరులు ఆయురా రోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖ సంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలనీ, జీవిత పయనం ఆనందమయం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము” అని ఆశీర్వదించారు. ఈ వేడుకలో యస్. శ్రీనివాసులు,ఏ. శివరాముడు పి.రాజ్ కుమార్ జగ్గారి శ్రీధర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కే చంద్రయ్య, యు. బాలరాజు, రాంబాబు, గడ్డం శ్రీనివాసులు, కే. వెంకటేశ్వర్లు, దాసరి వెంకటస్వామి తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

## ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, అక్టోబర్ 26 ( ప్రజా జ్యోతి ) : దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఆదివారం పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో మార్కెట్ యార్డ్ లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రానికి తెచ్చే మొక్కజొన్నలు చెత్తచెదారం లేకుండా నాణ్యత గల ధాన్యాన్ని తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. రైతన్నలు దళారులకు మొక్కజొన్నలు విక్రయించి మోసపోవద్దని సూచించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తమ ప్రభుత్వం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో క్వింటాకు రూ: 2,400 మద్దతు ధర చెల్లిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉమామనీల సంజీవ్ యాదవ్, మాజీ సర్పంచ్లు ఆనంద్ కుమార్,సుదర్శన్ రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులకు నాలుగు విడుదలుగా అందజేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## మాజీ సర్పంచ్ మేకల నాగరాజు

**కొల్లాపూర్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి.** ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్దిదారులకు నాలుగు విడతలుగా అందచేస్తున్న బిల్లుల చెల్లింపుల ప్రక్రియలో ప్రభుత్వం స్వల్ప మార్పులు చేసినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 90 పని దినాలు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం (ఐహెచ్ హెచ్ఎల్ ) పనులను చేసుకోడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చినందున ఈ మార్పు అనివార్యమైందని ఆయన తెలిపారు.

కేవలం చెల్లింపుల షెడ్యూల్ లో మాత్రమే మార్పులు జరుగుతున్నాయి తప్పితే, లబ్ధిదారులకు మంజూరు చేసే రూ. 5 లక్షల మొత్తంలో ఎలాంటి మార్పు ఉండదని మంత్రి స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో బేస్ మెంట్ వరకూ నిర్మాణం పూర్తి అయితే ఒక లక్ష రూపాయలు, రూఫ్ లెవల్ వరకు వచ్చిన తరువాత మరో లక్షరూపాయలు విడుదల చేస్తున్నారు. అలాగే ప్రస్తుతం రూఫ్ పూర్తి అయిన తరువాత లబ్ధిదారులకు రూ. 2 లక్షలను చెల్లిస్తున్నారు. ఉపాథి హామి పథకం ద్వారా కలుగుతున్న లబ్ధి (90 రోజుల పనిదినాల మొత్తం, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం నిమిత్తం నిర్దేశించిన మొత్తం) వారి ఖాతాల్లోకే నేరుగా జమ అవుతుంది, లబ్ధిదారులు ఇంటి శ్లాబ్ వేసిన తరువాత చెల్లించే మొత్తాన్ని రూ. 1. 40 లక్షలుగా



అందేచేయాలని ప్రభుత్వం నిర్ణయించనట్లు మంత్రి వివరించారు. ఇకపై శ్లాబ్ పూర్తి అయిన తరువాత రూ. 1. 40 లక్షలను మాత్రమే లబ్ధిదారుల ఖాతాల్లో జమ అవుతాయని, మిగిలిన మొత్తాన్ని (రూ. 60 వేలను) కూడా లబ్ధిదారుల ఖాతాల్లో ఉపాధి హామీ పథకం కింద అందచేస్తారని తెలిపారు. అట్లాగే ఇంటి నిర్మాణం పూర్తి అయిన తరువాత మిగిలిన లక్ష రూపాయలను విడుదల చేస్తారు.

పరిపాలనా సౌలభ్యం రీత్యా ఈ మార్పులు అనివార్యమయ్యాయని, లబ్ధిదారులు ఈ మార్పును గమనించి ప్రభుత్వంతో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారు సహకరించాల్సిందిగా కోరారు.

## భోగ్యం అనంతమ్మ దశదిన కర్మలో మాజీ సర్పంచ్ మేకల నాగరాజు.

**కొల్లాపూర్ అక్టోబర్ 26 ప్రజా జ్యోతి.** కొల్లాపూర్ మండలం, నర్సింగరావు పల్లిలో (బోయల పల్లె) భోగ్యం రవి నాయుడు మాజీ కౌన్సిలర్ చిట్టెమ్మ రవి నాయుడు అత్త మాతృ మూర్తి. అనంతమ్మ దశదిన కర్మలో పాల్గొన్న మాజీ సర్పంచ్ మేకల నాగరాజు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎన్మనబెట్ల గ్రామ మాజీ సర్పంచ్ మేకల నాగరాజు.అలాగే గ్రామంలో నిన్న అనారోగ్యంతో మృతి చెందిన వీపనగండ్ల కిష్టమ్మ భర్త జంబులయ్య కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేసి, ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పాల్గొని నివాళులు అర్పించారు.

